రాగం :  తాళం :  గానం : సత్యయామిని

రచన : డా॥ డి. కామేశ్వరరావు  సంగీతం : కె. రామాచారి

# 191. చిలిపి...

ప ॥ చిలిపి చిగురు పిలుపు విరిసి  పరిమళాలు చిందె తోటలోన

కలలు ఎగసి మనసు మురిసి  పులకరింత సాగె గుండెలోన

తన జంటనే ఇలా పిలిచే కోయిలా  మనసే వసంతమై మురిసేలా

కనుపాప నింగిలో పగలే వెన్నెలా  కురిసింది నన్ను నే మరిచేలా

ఇదియే ప్రేమో ఏమో!  ॥ చిలిపి... ॥

పెదవులలో వెర్రిగాలి కదిలిన వేళా  వెదురులుగా కొత్త గొంతు తారాడగా

పొదపొదలో తుమ్మెద జత వెదికిన వేళా  ఎద ఎద విరితేనె పాటగా పిలువదా

పలుకులలో చెప్పలేని కలవరమేదో  తొలకరి ఊహల్లో తెలె లోలోపల

వలపులుగా గుప్పుమన్న పరవశమేదో  అణువణువున మేలుకుంది మారాకుల

మరుమల్లె నవ్వితే కులికే తోటలా  ఊగింది యవ్వనం ఉయ్యాలా

ఇదియే వరమో ప్రేమో!  ॥ చిలిపి... ॥

తెలియని ఓ వింత హాయి మనసును దోచే  కులికెను నాలోన లేత ఒయ్యారమే

సొగసులలో పల్లవించి మమతలు పూచే  ప్రణయముతో నిండిపోయె నా హృదయమే

మురిపెముగా అల్లుకొన్న జిలిబిలి ప్రాయం  పరిచయమే చేసె కొత్త లోకాలనే

పరువములే పాడుకొన్న వలపుల రాగం  ఎరుగని మాయేదో చేసె ఏం చేయనే

హరివిల్లు వాలితే కురిసే మబ్బులా  ఊగింది యవ్వనం ఉయ్యాల

ఇదియే వరమో ప్రేమో!  ॥ చిలిపి... ॥

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA బాలగాంధర్వం Since 1999